



# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఏప్రిల్ 5, 2026 | సంపుటి : 2 | సంచిక : 174 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే

# రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి

» ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు
» 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన
» అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్4**

బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.



## అమరావతి నిర్మాణంలో

# జాప్యం సహించను

▪ చకచకా పనులు సాగి తీరాల్సిందే
▪ అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం
▪ అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే
▪ నిర్మాణ పనులపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి,ఏప్రిల్4 :**

రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఘటన తర్వాత కూడా కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆజ్ఞాపించారు. ఇసుక, గ్రావెల్ కొరతతో నిర్మాణ పనుల్లో జాప్యం జరగకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే, కృష్ణాజిల్లా అటవీ శాఖ అధికారుల వల్లే గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. అటవీ అధికారులతోనే అసలు సమస్య వస్తోందన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అటవీశాఖ అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని ఆదేశించారు. మెటీరియల్ సరఫరాలో ఎవరి ఒత్తిళ్లకూ లొంగొద్దని హుకుం జారీ చేశారు. ఎవరైనా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా? అంటూ సున్నితంగా హెచ్చరించారు. రగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అంటూ కాంట్రాక్ట్ సంస్థలను చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు.

మిగతాద్ది 2 లో

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

» సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు » కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**తిరువనంతపురం,ఏప్రిల్4**

జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు.


2లో..


2 లో

## బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

▪ పట్నం ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నిక
▪ క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక
▪ రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్

**హైదరాబాద్,ఏప్రిల్4 :**

రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు.



## ప్రజల దృష్టి మరల్చేందుకు దాడులు

▪ మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్4 :**

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరామవధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈసారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు.


2లో

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

▪ రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం
▪ తీవ్రంగా ఖండించిన హరీష్ రావు

**హైదరాబాద్,ఏప్రిల్4 :**

ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు,

## తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

» కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు
» బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు

**వరంగల్,ఏప్రిల్4 :**

తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.


2లో..

## సీఐడీ విచారణకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి



**హైదరాబాద్:**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సీఐడీ విచారణకు హాజరయ్యారు. ఈ ఏడాది జనవరి 29న హుజూరాబాద్‌లో సమ్మక్క జాతర వేళ గొడవ చోటుచేసుకుంది. పోలీసుల విధుల్లో అడ్డంకి, దూషణలు, మతవిద్వేష వ్యాఖ్యలు చేసినట్లు కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు అయింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీఐడీకి అప్పగించింది. కౌశిక్‌రెడ్డితో పాటు ఆయన భార్య శాలినిరెడ్డి హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయానికి వచ్చారు.

## అబద్ధాలు చెప్పడంలో రేవంత్‌కు ఆస్కార్: బండి సంజయ్

**కరీంనగర్:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌కు అబద్ధాలు చెప్పడంలో ఆస్కార్ ఇవ్వొచ్చని అన్నారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలపై చర్యలు సిద్ధమా అని బండి సంజయ్ సవాల్ విసిరారు.


2లో..



2లో..

## ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

» చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం
» ఎన్నిక సందర్భంగా జోగురామన్న మౌజ్ అరెస్ట్

**నిర్మల్,ఏప్రిల్4 :**

ఖానాపూర్ ఛైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహీంపట్నం, క్యాతన్‌పల్లి

మొదటి పేజీ తరువాయి
వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల పక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరఫున సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరఫున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ్వాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్-సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక పక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు. ఇక కోరం ఉండటంతో ఎన్నిక పక్రియను సజావుగా కొనసాగించారు. దీంతో గొడిశెల సంధ్యారాణి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా గెలుపొందారు.

# ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

మొదటి పేజీ తరువాయి
చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక
వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై సందిగ్ధత నెలకొంది. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. మరోవైపు మున్సిపల్ కార్యాలయం ఎదుట భాజపా, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులను ఆయన బెదిరిస్తున్నారని ఆక్షేపించారు.
ఇఇలావుంటే ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మాజీ మంత్రి , నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి జోగు రామన్నను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆదిలాబాద్‌లోని మాజీ మంత్రి ఇంటికి వెళ్లిన పోలీసులు హౌస్ అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హోంశాఖను తన ఆధీనంలో ఉంచుకొని ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు చేయించి జైలుకు పంపడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహంతో బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. ఖానాపూర్ నియోజకవర్గ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారడంతో కుట్రా పూరిత చర్యలకు దిగజారడం శోచనీయమని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నియమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంగా జరగాల్సిన ఎన్నికలు పోలీసుల పహారా మధ్య వారికి అనుగుణంగా మార్చుకునే కుతంత్రాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

మొదటి పేజీ తరువాయి
ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్టాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

మొదటి పేజీ తరువాయి
ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు- 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు
పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

# ప్రజల దృష్టి మరల్చేందుకు దాడులు

మొదటి పేజీ తరువాయి
గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు.కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.

## అమరావతి నిర్మాణంలో

# జాప్యం సహించను

మొదటి పేజీ తరువాయి
నిర్మాణ సంస్థలు సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలన్నారు. అలా చేయకుంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు సీఎం. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని సీఎం చంద్రబాబు వారికి తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ స్థలంలో సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారు. ప్రతి నిర్మాణ సంస్థ ఎంత మేరకు పనులు పూర్తి చేసింది, టార్గెట్లను ఎంతవరకు సాధించింది అనే విషయాలపై పనుల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కార్మికుల సంఖ్య, యంత్రాల వినియోగం వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ చేపట్టారు. వారం, నెలవారీ టా÷-గ్గ్÷ట్‌లు నిర్దేశిరచుకుని పనులు పూర్తి చేయాలని అధికారులు, సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. వర్షాకాలం ముందు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు తమ లక్ష్యాలను సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దని.. ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములవుతున్నట్టే అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. 'నిర్మాణ సంస్థలుగా మీరు ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు... కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపించాల్సింది మీరే. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్ఠను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశిరచిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షకు మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పనులు చేపట్టిన వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.
ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయి. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్టక్చర్, ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌తో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోంది. వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన, రద్దు చేసిన పనుల సంబంధిత వివాదాలు, సమస్యలను పరిష్కరించి సీఆర్డీఏ మళ్లీ పనులను చేపట్టింది. నాటికి నేటికి నిర్మాణ వ్యయం పెరగడం వంటి సవాళ్లను అధిగమించి టెండర్లు పూర్తి చేసి పనులను అప్పగించింది సీఆర్డీఏ.

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

మొదటి పేజీ తరువాయి
తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ది పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్టాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# అబద్ధాలు చెప్పడంలో రేవంత్‌కు ఆస్కార్: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'సెంట్రల్ యూనివర్సిటీలో అరాచకం చేశారు. అలా ఇక్కడ చేయవద్దు. నెమళ్లు, పక్షులు, ఉన్నాయి పర్యావరణాన్ని రక్షించాలి. డంప్ యార్టుకు బీజేపీ వ్యతిరేకం కాదు.. ప్రజలకు దూరంగా ఉన్న దగ్గర నిర్మించాలి. హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ గురించి సీఎంకు తెలిసే మాట్లాడాడు. ఓసారి డంపింగ్ యార్డ్ నిర్మాణ స్థలాన్ని సీఎం పరిశీలించాలి లేదా నివేదిక తెప్పించుకోవాలి. లాఠీ దెబ్బలు అయినా తింటాం కానీ హుజురాబాద్‌లో డంప్ యార్డును అడ్డుకుంటాం.బీహార్, మహారాష్ట్ర, హర్యానాలో కాంగ్రెస్ ఓడిపోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కారణం. కేరళంలో కూడా అదే పరిస్థితి ఉంటుంది. ఆరు గ్యారంటీలు తెలంగాణలో అమలు కావడం లేదు. నిరుద్యోగ భృతి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు డబ్బులు ఇవ్వడం లేదు. హామీలు అమలవుతున్నాయని నిరూపిస్తే నేను రాజీనామా చేస్తా లేదంటే సీఎం రాజీనామా చేయాలి. ఢిల్లీకి పోయి డబ్బు మూటలు స్పెషల్ ఫ్లైట్‌లలో ఇచ్చారు. కేరళ మీడియా వచ్చి తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలు గురించి తెలుసుకోవాలి. ఆరు గ్యారంటీలపై చర్చకు సవాలు చేస్తున్నా.. నా సవాలుకు సీఎం సిద్ధమా?' అని ప్రశ్నించారు.

# భారీ ఉగ్రకుట్రను భగ్నం చేసిన పోలీసులు కుట్రదారులు నలుగురి అరెస్ట్

దేశంలో భారీ పేలుళ్ల ఉగ్రకుట్రను ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు భగ్నం చేశారు.పేలుళ్లకు ప్రణాళికలు రచించిన నలుగురిని ఉత్తర ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) అరెస్టు చేసింది. నిందితులకు పాక్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. నలుగురు నిందితులను సాకిబ్ అలియాస్ డెవిల్, వికాస్ గెహ్లోవత్ అలియాస్ రౌనక్, లోకేశ్ అలియాస్ పాఎ÷-లా పండిట్ అలియాస్ బాబు అలియాస్ సంజు, అర్బాబ్‌గా గుర్తించారు. పాకిస్థాన్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరంతా పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా దేశవ్యాప్తంగా పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పాకిస్థాన్ తీవ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నట్లు విచారణలో ఏటీఎస్ పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ డెవిల్ అని తెలిపారు. మిగిలిన ముగ్గురితో కలిసి దేశంలో అతను పేలుళ్లకు ఎ÷-లాన్ చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న లక్నో రైల్వేస్టేషన్ వద్ద పేలుడుకు కుట్ర పన్నుతుండగా పక్కా సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై వివిధ చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలు, ఏడు స్మార్ట్ ఫోన్లు, 24 కరపత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నిందితులు కొన్ని ప్రదేశాల్లో చిన్నపాటి పేలుళ్లకు పాల్పడ్డారని.. దాన్ని వీడియో తీసి ఉగ్రసంస్థలకు పంపారని పోలీసులు తెలిపారు. దాని ద్వారా ఉగ్రసంస్థల నుంచి నిధులు సేకరించారని పేర్కొన్నారు. వీరంతా సోషల్ మీడియాను ఉపయోగించి యువతను తీవ్రవాదం వైపు ఆకర్షించే ప్రయత్నం చేశారన్నారు. రైల్వే సిగ్నల్స్, గ్యాస్ సిలిండర్ల ట్రక్కులు, ప్రభుత్వ కీలక ఆస్తులే లక్ష్యంగా దాడికి ఎ÷-లాన్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే వీరంతా రాజకీయ ప్రముఖుల ఇళ్లు, ప్రముఖ సంస్థల వద్ద రెక్కీ నిర్వహించారని.. ఆ సమాచారాన్ని పాకిస్థానీ హ్యాండ్లర్లకు పంపారని తెలిపారు. ఘజియాబాద్, అలీగఢ్, లక్నోతోపాటు ప్రముఖ ప్రదేశాల్లో వీరంతా సర్వే చేశారని పోలీసులు పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలు: కెటిఆర్

క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆర్ఎస్ కైవసం కావడం హర్షణీయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందన్నారు. అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది. కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైందని ఈ ఫలితాలు చెప్పాయి. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు' అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# ఉద్యోగినిపై అత్యాచారం ఘటన తోణ చర్యలకు ఆదేశించిన మహిళా కమిషన్

పల్నాడు జిల్లా మాచర్లలో ప్రభుత్వ ఉద్యోగినిపై అత్యాచారం ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ అమానుష ఘటనపై ఏపీ మహిళా కమిషన్ సీరియస్ అయ్యింది. నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని, బాధిత మహిళను ఆదుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు బాధితురాలిని కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఫోన్‌లో పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా కమిషన్, ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ
ఇచ్చారు. నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని పోలీసు అధికారులను మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఆదేశించారు. ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహిళల భద్రతపై రాజీ పడే ప్రసక్తే లేదని కామాంధులకు హెచ్చరికలు జారీ చేశారు. ఆడవారి జోలికొస్తే ఎంతటి వారైనా ఉపేక్షించమని స్పష్టం చేశారు. మహిళల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చైర్‌పర్సన్ వ్యాఖ్యానించారు. బాధితురాలికి అన్ని విధాలా సహాయం అందించాలని సూచించారు. ప్రస్తుతం గుంటూరు జీజీహెచ్‌లో బాధిత మహిళ చికిత్స పొందుతున్నారు. కాగా, ఏప్రిల్ 2న సాయంత్రం 4గంటల ప్రాంతంలో పల్నాడు జిల్లా మాచర్లలో నివాసం ఉంటున్న ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఇంటికి వెళ్లాడు నిందితుడు. మంచి నీళ్ల నెపంతో తలుపు తప్పి అనంతరం బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించాడు. సదరు మహిళ నోట్లో బట్టలు కుక్కి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమెను కత్తితో గాయపరిచి మర్మాంగాలపైనా రాడ్డుతో దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావంతో బాధితురాలు ఆస్పత్రిలో చేరింది. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది.

# జగన్‌ను చూసి ప్రజలు చీదరించుకుంటున్నారు

- అమరావతికి ఆమోదించాక ఓర్వలేక మావిగన్ అంటూ వ్యాఖ్యలా
- ఇక జగన్ రాజకీయ జీవితం ముగిసినట్లే: భాను ప్రకాశ్

వైసీపీని ఏపీ ప్రజలు చీదరించుకున్నారని.. ఓడిపోయిన తర్వాత రాష్ట్రంపై జగన్ ద్వేషం పెంచుకున్నారని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఉభయసభల్లో అమరావతి బిల్లుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆమోదం తెలిపారని.. దాన్ని ఓర్వలేక జగన్ 'మావిగన్' అని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌కు ఒకటే రాజధాని అది అమరావతి అని తేల్చిచెప్పారు. మళ్లీ జగన్ అధికారంలోకి వచ్చేది లేదు.. చూసేది లేదన్నారు. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చేది ఒక కల మాత్రమే అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఒక కామెడీ యాక్టర్‌గా మిగిలిపోయారని.. ఆ వీడియోలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. మాజీ సీఎం అపరిచితుడిగా మారిపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఓ విధంగా.. ఓడిపోయిన తర్వాత మరో విధంగా ఉండే వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు గెలుపు ఓటములు సర్వసాధారణమన్నారు. బంగారు పంటలు పండే భూములను రైతులు.. రాష్ట్ర ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. అలాంటి రైతుల కళ్లల్లో కన్నీళ్లు పెట్టించి జైల్లో వేసి జగన్ రాక్షసానందం పొందారని విమర్శించారు. ఏపీని అభివృద్ధి ప్రదేశ్‌గా ఎన్డీఏ కూటమి ముందుకు తీసుకెళ్తోందని భాను ప్రకాశ్ వెల్లడించారు. ప్రజలు 2024లో ఓటు అనే గన్ ఆయుధంతో వైసీపీని పేల్చితే.. 164 సీట్లలో పిట్టలుగా లేచిపోయారని.. కేవలం 11 సీట్లు మాత్రం వచ్చాయని అన్నారు. ఇప్పుడు ఆంధప్రదేశ్ ప్రజలు11 సీట్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదని వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రశాంత వాతావరణంలో ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ చేష్టలను ఏపీ ప్రజలు చీదరించుకుంటున్నారని భానుప్రకాశ్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో వెళుతోందన్నారు. 2019లో వైసీపీ ఏపీని అప్పుల ప్రదేశ్‌గా మార్చిందని భాను ప్రకాశ్ విరుచుకుపడ్డారు. జగన్, వైసీపీకి ఏపీ ప్రజలు విడాకులు ఇచ్చారన్నారు. అమరావతి రైతుల శాపం జగన్‌కు తగిలిందన్నారు. ఏపీలో వైసీపీ ఫ్యాన్ తిరగదని.. కామెడీలతో జగన్ శేష జీవితం పూర్తవుతుందని అన్నారు. భూమన కరుణాకర్ రెడ్డికి చేతనైతే జగన్ చేతిలో భగవద్గీత పెట్టాలని సవాల్ విసిరారు. ఇంట్లో దేవాలయాల సెట్లు వేసుకుని.. కనీసం తీర్థం కూడా తీసుకోరంటూ జగన్‌పై భాను ప్రకాశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## ఒంటిమిట్టలో నేత్రపర్వంగా చక్రస్నానం

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

**– రైతుల మహా గర్జన సమరభేరి కి రావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ఆహ్వాన పత్రం అందించిన రైతు ప్రజాసంఘాల జేఏసీ నేత పోలాడి**
**– రైతు మహాగర్జన సభకు కేంద్ర మంత్రి బండి సంజయ్ మద్దతు**

**కరపత్రం ప్రతినిధి హుజరాబాద్:**
అన్నదాతలకు విద్యార్థులకు వివిధ కుల సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్య ధోరణి విడనాడాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే డిమాండ్ల సాధనకు కరీంనగర్ లో ఈనెల 28 న లక్షలాది మంది తో నిర్వహించే రాష్ట్ర స్థాయి రైతుల మహా గర్జన సమర భేరి సభకు హాజరు కావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఆహ్వాన పత్రం అందజేశారు. డంపింగ్ యార్డు పరిశీలనకు హుజురాబాద్ కు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ నీ ప్రజా సంఘాల నాయకుల తో కలిసి పోలాడి రామారావు రైతుల మహాగర్జన సమర భేరి సభ ఆహ్వాన పత్రికలను అందజేయగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లో నిర్వహించే రైతుల సభకు మద్దతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. అందుకు ప్రజా సంఘాల సమాఖ్య



తరపున కేంద్ర మంత్రి బండి సంజయ్ కి పోలాడి రామారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకుల తో కలిసి జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ.. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొనే సిఎం రేవంత్ సర్కార్ అన్నదాతల సంక్షేమం పై నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు .వ్యవసాయ రంగానికి బడ్జెట్ లో నిధుల కేటాయింపులు తగ్గించిన ప్రభుత్వం
రాష్ట్రంలో 70 శాతం మిగిలి ఉన్న రెండు లక్షల రుణమాఫీ కి నిధులు కేటాయించలేదని కౌలు రైతులకు ఇచ్చిన హామీల ఊసే లేదన్నారు. అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వకుండా కేవలం సన్న రకాలకు అడపా దడపా అర కొరగా ఇస్తూ మోసాగించిందన్నారు. ఇప్పటికే రెండు సార్లు రైతు భరోసా నిధులను ఎగ్గొట్టిన నామ మాత్రంగానే విడుదల చేసి రైతులను దేహీ అనే విధంగా హీనంగా పరిగణించే సర్కారుకు రైతన్నల ఉసురు తగలక తప్పదని హెచ్చరించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ నిధుల విడుదల చేయడం లేదని అన్నారు. నామ మాత్రంగానే ఓసి రెడ్డి కార్పొరేషన్ లను ప్రకటించిన ప్రభుత్వం పాలక మండళ్లు ఏర్పాటు చేయలేదని బడ్జెట్ లో నిధులు కేటాయించక రెడ్డి ఓసి ల ను మోసగించిందన్నారు.

నామ మాత్రంగానే ఏర్పాటు చేసిన రెడ్డి కార్పొరేషన్ కు తక్షణమే చట్ట బద్ధత కల్పించి పాలక మండలి ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులను మంజూరు చేయాలన్నారు. 50 ఏళ్లు నిండిన ప్రతి రైతుకు నెలకు ఆరు వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పాల ఉత్పత్తి దారులకు గతంలో ఉన్నట్లుగా లీటరు 4 రూపాయల రాయితీ ఇవ్వాలని. వ్యవసాయ రంగానికి పరిశ్రమ గా గుర్తించి రాయతీలు ప్రకటించాలన్నారు. రైతులకు న్యాయమైన గిట్టు బాటు ధరలు నిర్ణయించి ప్రభుత్వమే నేరుగా కొనుగోళ్లు చేయాలన్నారు. రైతు భీమా వయోపరిమితిని 59 ఏళ్లనుంచి 70 ఏళ్లకు పెంచాలని. రైతులకు అన్ని విభాగాల్లో 20 లక్షల ఉచిత వైద్య సౌకర్యం ఏర్పాటుకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని . గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుత పరిస్థితుల్లో కూలీల కొరత పెరగడం తో పాటు ఖర్చులు బాగా పెరిగిన నేపథ్యంలో రైతుల వ్యవసాయ రంగానికి చేయూత నిచ్చేందుకు గ్రామీణ ప్రాంతాలలో ఉపాది అవకాశాలు పెరగడం తో పాటు వ్యవసాయ రంగాన్ని బలోపితం చేయాలంటే జాతీయ ఉపాధి హామీ పథకం లో వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేయాలని.. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర నిర్ణయించుకునే రైతుల భాగస్వామ్యం ఉండే ప్రత్యేక రైతు చట్టం తేవాలని, రైతులను నిలువు దోపిడీకి గురి చేస్తున్న ప్రైవేట్ రంగంలోని సీడ్ కంపెనీల ఆగడాలను అరి కట్టాలన్నారు.
ప్రకృతి వైపరీత్యాలతో నష్ట పోయిన అన్ని రకాల పంటలకు నిబంధనల తో సంబంధం లేకుండా మద్దతు ధర తో ప్రభుత్వమే నేరుగా కొనుగోళ్లు చేయాలని.
ఆయకట్టు చివరి వరకు నీళ్ళు అందించే విధంగా వాటర్ మేనేజ్ మెంట్ చేయాలని . ఇచ్చిన హామీల మేరకు జాబ్ కేలండర్ ప్రకటించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని .
ఆర్థికంగా వెనుకబడిన ఓసి ల సంక్షేమం కోసం ఇతర సామాజిక వర్గాల కు ఉన్నట్లుగా జాతీయ రాష్ట్ర స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలనే తదితర డిమాండ్ల సాధనకు అన్ని సామాజిక వర్గీయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల ఏప్రిల్ 28 న ఓసి ఐకాస ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పార్టీల కతీతంగా న భూతో న భవిష్యత్ తరహాలో ఈ రాజకీయ పార్టీ నిర్వహించని రీతిలో లక్షలాది మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి రైతుల మహా గర్జన సమర భేరి సభకు రాజకీయాల కతీతంగా అన్నీ వర్గాల ప్రజలను తాజా మాజీ ప్రజా ప్రతినిధులను వివిధ పార్టీల నాయకుల ను ఆహ్వానిస్తున్నామని ఇందులో భాగంగా మాజీ మంత్రులు ఈటల రాజేందర్. గంగుల కమలాకర్. ఇనుగాల పెద్ది రెడ్డి. హరీశ్ రావు. శ్రీనివాస్ గౌడ్, సుద్దాల దేవయ్య. రావుల చంద్రశేఖర రెడ్డి. ఇంద్ర కరణ్ రెడ్డి .జీవన్ రెడ్డి ల తో పాటు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత . సీపీఐ అగ్ర నేత చాడవెంకట్ రెడ్డి. ఎం ఎల్ ఏ నాయిని రాజేందర్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి. సతీశ్ బాబు. మనోహర్ రెడ్డి తదితరులను ఇప్పట్టి వరకు స్వయంగా కలిసి ఆహ్వానించగా వారు సానుకూలంగా స్పందించి అన్నీ విధాలుగా సహకారం అందించడం మరువలేనిదని రామారావు ఆనందం వ్యక్తం చేశారు. శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. 1000ట్రాక్టర్లు. రెండు వేల బస్సులో ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని వివిధ జిల్లాలకు కో ఆర్డినేటలను నియమించి బాధ్యతలు ప్రచార సామగ్రి అంద జేయడం జరిగిందని, ముప్పది వేల మంది మహిళల తో పాటు 10 వేల మంది యువత రెండు వేల మంది డప్పు కళాకారుల తో సహా ఒక్క ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచే 50 వేల మంది తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా మొత్తంగా 2 లక్షల మందికి పైగా హాజరయ్యే చరిత్ర సృష్టించే సమరభేరి సభ ద్వారా ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించే విధంగా విజయవంతం చేయాలని పోలాడి రామారావు కోరారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి. శ్రీనివాస్.పోల్సాని రామారావు ఉమ్మడి జిల్లా నాయకులు యాదగిరి.కృష్ణా రెడ్డి.గౌతం రెడ్డి. వెంకట్ రెడ్డి. సంపత్ రావు. సమ్మిరెడ్డి.రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల పాలకుల ఘోర వివక్షపై మండిపాటు

**■ "పోరాటం లేకుండా హక్కులు రావు... ఇక ఆందోళన తప్పదు" -- మామిడి సోమయ్య ఘాటు హెచ్చరిక**

**కరపత్రం ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ 04:**
రాష్ట్రంలో జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం, పాలకులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరి, వివక్ష పరాకాష్టకు చేరిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో పోరాటాలు చేపట్టక తప్పదని గట్టిగా హెచ్చరించారు.
శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా చెప్పుకునే మీడియా ప్రతినిధులే ఈరోజు తమ హక్కుల కోసం రోడ్లెక్కాల్సిన దుస్థితి ఏర్పడిందంటే పాలకుల వైఫల్యమే కారణమని మండిపడ్డారు. ప్రజల కోసం రాత్రింబవళు కష్టపడే జర్నలిస్టులకు కనీస గౌరవం కూడా లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా జర్నలిస్టుల సమస్యలపై ఒక్క అడుగు ముందుకు వేయలేదని, హామీలు ఇచ్చి మర్చిపోయే రాజకీయాలకు ఇది స్పష్టమైన ఉదాహరణ అని





ధ్వజమెత్తారు. ముఖ్యంగా అక్రెడిటేషన్ కార్డుల జారీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అర్హులైన జర్నలిస్టులను పక్కనపెట్టి గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు.
"అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వడమే కాదు, వాటిని కోతలు పెట్టి జర్నలిస్టుల గౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు... ఇది స్పష్టమైన వివక్ష" అంటూ ఘాటుగా విమర్శించారు. వెంటనే అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ ఎలాంటి కోతలు లేకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.
జర్నలిస్టుల కోసం ప్రకటించిన హామీలు, సంక్షేమ పథకాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ప్రభుత్వం ఇదే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, జర్నలిస్టులు ఇక మౌనం పాటించబోరని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం అవుతాయని హెచ్చరించారు.



ఖమ్మం జిల్లాలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించకపోతే తీవ్ర స్థాయిలో పోరాటాలు చేపడతామని స్పష్టం చేశారు. "ఇంకా ఆలస్యం చేస్తే ఉద్యమం తీవ్రరూపం దాల్చుతుంది... బాధ్యత ప్రభుత్వానిదే" అని స్పష్టంగా హెచ్చరించారు.
జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్స్ సంఘ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
ఖమ్మం టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవం
సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఆర్వపల్లి నగేష్, కోశాధికారిగా వేములకొండ రమేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కొత్త కమిటీ జర్నలిస్టుల హక్కుల కోసం మరింత దృఢంగా పోరాడాలని సభ్యులు ఆకాంక్షించారు.
"జర్నలిస్టులను తక్కువ అంచనా వేయొద్దు... అవసరమైతే ఉద్యమం అగ్నికుండంలా రగులుతుంది"
-- మామిడి సోమయ్య

# పద్మశాలి ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 4**
కరీంనగర్: ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పద్మశాలి మున్సిపల్ చైర్మన్‌లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, అలాగే కరీంనగర్ జిల్లాలో ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు ఆదివారం ఉదయం 10 గంటలకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఆర్టీసీ వర్క్‌షాప్ ఎదుట ఉన్న పద్మశాలి కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా గెలుపొందిన ప్రజాప్రతినిధులను



సన్మానించి అభినందించనున్నారు.పద్మశాలి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేనేత ఐకాస ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె గుణసాగర్ కోరారు.ఈ సందర్భంగా గాదె గుణసాగర్ మాట్లాడుతూ, పద్మశాలి సమాజానికి చెందిన ప్రజాప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. సమాజ ఐక్యతతో ముందుకు సాగితే మరిన్ని విజయాలు సాధించగలమని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధుల్లో సేవాభావం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంగన్వాడీ కేంద్రంలో అక్షరభ్యాసం

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 04:**
గోదావరిఖని అంగన్వాడీ కేంద్రంలో ఇందిరా నగర్. 2.లోనీ 125లో పిల్లలకు అక్షరభ్యాసం, అన్న ప్రాసన, గర్భిణీలకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 18 డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సునీత, ఆర్పీ స్వప్న, పిల్లలు, తల్లితండ్రులు పాల్గొన్నారు.



# విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి 10 కోట్లతో చర్యలు

**– ఎన్పీడీసీఎల్ సిఈ అశోక్ కుమార్**

**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ సమగ్ర చర్యలు చేపట్టిందని ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ అశోక్ కుమార్ తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ అధికారులతో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, ఫీల్డ్ వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంతంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి సుమారు 10 కోట్ల విలువైన సామగ్రిని సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఓవర్ లోడ్ ఉన్న



డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థానాల్లో అదనపు డీటీఆర్ లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో వోల్టేజ్ సమస్యలు తగ్గి నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఎస్ఎల్సి ఆదేశాల ప్రకారం యూనిఫామ్ ఎస్ఎల్సి చార్జీల అమలు జరుగుతోందని, 1 కి.మీ పరిధిలో హెచ్ టి/ ఎల్ టి లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉచితంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలని చీఫ్ ఇంజనీర్ సిబ్బందిని ఆదేశించారు. "ప్రజా బాట" కార్యక్రమం ద్వారా వినియోగదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిబ్బంది భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పనుల సమయంలో భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ బిక్షపతి, డివిజనల్ ఇంజనీర్లు అంజయ్య (సిరిసిల్ల), వెంకటరమణ (వేములవాడ)తో పాటు ఏడీలు ఏఈలు పాల్గొన్నారు.

# నాగపూర్ రైతులను మోసం చేసి భూములు తీసుకోవద్దు

**–ఇప్పుడున్న మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి**
**–రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్ డిమాండ్**

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నాగపూర్ ట్రిబుల్ భూసేకరణ బాధితులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అనంతరం నాగపూర్



రైతులు,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ. ట్రిబుల్ ఆర్ రోడ్ కోసం ప్రభుత్వం చేస్తున్న భూ సేకరణ, రైతులను మోసం చేసే విధంగా ఉందని అన్నారు. ఇప్పుడున్న మార్కెట్ విలువ కాకుండా, 2013 సంవత్సరం ప్రకారం మార్కెట్ విలువ పరిగణంలోకి తీసుకొని భూములు సేకరించడం తగదన్నారు. జిల్లా అధికారులు రైతులను నమ్మించి మోసం చేయడం మంచిది కాదని, వెంటనే ఇప్పుడున్న మార్కెట్ విలువ ప్రకారం రైతులకు నష్టపరిహారం. చెల్లించి భూసేకరణ చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, కృష్ణ గౌడ్, రామా గౌడ్, ఆనంద్ గౌడ్, అశోక్ గౌడ్, నాగరాజు గౌడ్, నరసింహా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ నుండి పుణ్యక్షేత్రాలకు బస్సు సర్వీసులు

**– జెండా ఊపి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ బస్ డిపో నుంచి కాళేశ్వరం, యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాలకు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభమయ్యాయి. శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఒక పుణ్యక్షేత్రం నుంచి మరో పుణ్యక్షేత్రానికి ప్రయాణం సులభం చేయాలనే లక్ష్యంతో ఈ బస్సు



సర్వీసులు ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే వేములవాడ నుంచి తిరుపతికి బస్సు సర్వీస్ విజయవంతంగా నడుస్తోందని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించి వేములవాడకు సిరిసిల్ల, మెట్పల్లి, జగిత్యాల, కరీంనగర్, కోరుట్ల డిపోల నుంచి మరిన్ని బస్సు సర్వీసులు పెంచాలని కోరినట్లు తెలిపారు. భక్తులకు మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు ఇంకా కొత్త సర్వీసులను ఏర్పాటు చేయాలని సూచించారు. వేములవాడ బస్ స్టాండ్ ఆధునీకరణకు రూ.1.60 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. త్వరలో కథలాపూర్, రుద్రంగి, చందుర్తి, కోనరావుపేట బస్సు స్టేషన్లను కూడా ఆధునికీకరించనున్నట్లు తెలిపారు. తిప్పాపూర్ బస్టాండ్‌ను తొలగించే ప్రయత్నాలను తాను అడ్డుకున్నానని పేర్కొన్నారు. త్వరలో భద్రాచలం, బాసర పుణ్యక్షేత్రాలకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ డిపో మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
ఆదివారం ఏప్రిల్ 5, 2026

# డంప్ యార్డ్ నిర్మాణాన్ని ఉపసంహరించుకోవాలి

– చిన్న పాపయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవ తీర్మానం

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్:**



హుజరాబాద్ సమీపంలో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన డంపు యార్డ్ నిర్మాణాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని చిన్న పాపయ్యపల్లి గ్రామ సర్పంచ్ చల్లూరి చిరంజీవి డిమాండ్ చేశారు. డంపు యార్డుకు వ్యతిరేకంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలో పాల్గొని ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డంపు యార్డు ను నిలిపివేయాలని చిన్న పాపయ్యపల్లి గ్రామపంచాయతీ చేసిన తీర్మానాన్ని అఖిలపక్ష నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే డంప్ యార్డ్ నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షింబోమన్నారు. డంపు యార్డు నిర్మాణం జరిగితే చుట్టుపక్కల సుమారు 20 గ్రామాలు ప్రభావితమైతాయని గాలి నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం బారిన ప్రమాదం అన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డంపు యాడ్ నిర్మాణాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గం మొదటి తీర్మానంగా ఆమోదించినట్లు తెలిపారు.

# డంపింగ్ యార్డ్ ఉపసంహరించకుంటే ఉద్యమమే..

– యార్డ్ నిర్మాణం జరిగితే ఎన్నో అనర్థాలు..
– ప్రజలు అనారోగ్యంతో చితికిపోయే ప్రమాదం
– బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడవెల్లి కొండల్ రెడ్డి



**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్:**
హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో నిర్మించబోయే డంపింగ్ యార్డ్ నిర్మాణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవల్లి కొండల్ రెడ్డి హెచ్చరించారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసన దీక్షలు శనివారం 13వ రోజుకు చేరుకున్నాయి. 13వ రోజు దీక్షలకు హుజురాబాద్ జర్నలిస్టులు మద్దతు తెలిపారు. సందర్భంగా పాల్గొన్న కొండాల్ రెడ్డి మాట్లాడుతూ.. డంప్ యార్డ్ నిర్మాణం జరిగితే వాతావరణం కాలుష్యమై చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనారోగ్య అనారోగ్యాల బారినపడి చితికిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 7 నుండి 8 మున్సిపాలిటీల చెత్తను ఒకే చోటుకి చేర్చి కాల్చడం ద్వారా పెద్ద ఎత్తున హాని జరిగే ప్రమాదం ఉందన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును తక్షణమే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్యావరణానికి హాని కలిగించే ఈ ప్రాజెక్టును రద్దు చేయాలన్నారు. సిర్సపల్లితో పాటు చుట్టుపక్కల పది గ్రామాల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యలకు లోనయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత రైతులు వ్యవసాయ భూములు నష్టపోయే అవకాశం ఉందని, భూసారం తగ్గి పంటల దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు. ప్రాజెక్టును తక్షణమే ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయత రాములు, కార్యదర్శి కామిని రవీందర్, సీనియర్ జర్నలిస్ట్ పరాంకుశం కిరణ్ కుమార్ సర్పంచ్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంగా మధ్యాహ్న భోజనం

– షెడ్యూల్ ప్రకారం వంటకాలు
– పెనమలూరు స్కూల్‌ను తనిఖీ చేసిన మంత్రి కొల్లు

మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు చాలా సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సన్న బియ్యంతో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఆకుకూరలు, పప్పు కూరలు ఏ రోజు ఏమి వడ్డించాలో ఓ షెడ్యూల్ ప్రకారం భోజనం అందిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు భోజనంతో
పాటు ఒక గుడ్డు కూడా విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం, రేషన్ బియ్యంతో భోజనం పెట్టి విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకున్నారని విమర్శించారు. పెనమలూరు ప్రాంతంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడి టీచర్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో లావు బియ్యంతో భోజనం వడ్డించేవారని, ప్రస్తుతం సన్న బియ్యంతో మంచి భోజనం పెడుతున్నారని మంత్రికి విద్యార్థులు చెప్పారు. ఆ తర్వాత విద్యార్థులకు మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా భోజనాలు పెడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 2500 పాఠశాలలకు మోడల్ కిచెన్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ పథకానికి మాత్రమే 2162 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ప్యూర్గి÷డ్ మంచినీరు కూడా అందిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని కుట్రలు చేస్తున్నాయని మంత్రి ఆరోపించారు. పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు నిర్వహించి విద్యార్థుల స్థితిగతులను తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో మెగా డీఎస్సీతో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. విద్యాశాఖపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. గతంతో పోలిస్తే మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య 100 శాతం పెరిగిందని చెప్పారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి విద్యార్థులతో భోజనం చేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నెలలో ఒక్కసారైనా ప్రజా ప్రతినిధులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సూచించారు.

# నాయిని చెరువు సుందరీకరణకు శ్రీకారం

▪ స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్





**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 4**
జమ్మికుంట పట్టణ పరిధిలోని నాయిని చెరువును సుందరీకరించేందుకు చర్యలు వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధికారులతో కలిసి చెరువు పరిసర ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాయిని చెరువును పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రదేశంగా మార్చేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు ఎంతో భక్తి, ఆనందాలతో జరుపుకునే బతుకమ్మ పండుగకు నాయిని చెరువు ముఖ్య కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఆడిన అనంతరం సద్దుల బతుకమ్మ రోజున పెద్ద సంఖ్యలో మహిళలు చెరువు వద్దకు చేరుకుని పువ్వులను నిమజ్జనం చేస్తారని, అందుకు అనుకూలంగా ప్రత్యేకంగా బతుకమ్మ ఘాట్ నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. అదేవిధంగా, పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడానికి అనువుగా సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ట్రాక్ పూర్తయిన తర్వాత యువతతో పాటు వృద్ధులు కూడా సౌకర్యవంతంగా వ్యాయామం చేసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. చెరువు చుట్టూ పచ్చదనం పెంపు, లైటింగ్ ఏర్పాటు, కూర్చునే బెంచీలు, పిల్లల కోసం చిన్న పార్క్ వంటి సౌకర్యాలను కూడా కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. చెరువును ఒక మినీ టూరిస్టు స్పాట్‌గా అభివృద్ధి చేసి పట్టణానికి కొత్త గుర్తింపును తీసుకురావాలన్నదే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పోనగంటి విష్ణు, బిట్ల తిరుపతి, ఏఈ వికాస్ మున్సిపల్ అధికారులు పాల్గొని పనులపై చర్చించి తగిన సూచనలు అందించారు.
ఈ అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ అధికారులకు ఆదేశించారు.

# ఆర్ ఆర్ ఆర్ రింగ్ రోడ్డు వలన తమ భూములను కోల్పోతున్న రైతుల తరపున జిల్లా కలెక్టర్ ను కలిసిన గ్రామ సర్పంచ్ మమత నరసింహ యాదవ్



**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట ఏప్రిల్ 4**
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ శివంపేట మండలం గుండ్లపల్లి గ్రామం మీదుగా ఆర్ ఆర్ ఆర్ రింగ్ రోడ్డు గుండ్లపల్లి గ్రామానికి చెందిన రైతుల భూములు కోల్పోతున్న 22 మంది రైతుల తరపున మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ తో మా గ్రామ సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహా యాదవ్ రింగ్ రోడ్డు వలన విలువైన తమ సాగు చేసుకునే భూములు నష్టపోతున్నామని రైతుల బాధితులకు ఎక్కువ నష్టపరిహారం చెల్లించాలని వారి తరపున జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ను కలిసి విలువైన భూములను నష్టపోవడమే కాకుండా తమ జీవనాధారమైనటువంటి పంట పొలాలు త్రిబుల్ ఆర్ రోడ్డు వలన వీధిన పాలు పడే అవకాశం ఉన్నదని భూములు నష్టపోతున్నవారికి ఎలాంటి కష్టం కలవకుండా వారికి నష్టపరిహారం ఇవ్వాలని వారికి తెలియజేశామని గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ పెంజల్ రా మమత నరసింహా యాదవ్ జాతీయ భూమి ప్రతినిధికి చరవాణి ద్వారా తెలియజేశారు త్రిబుల్ ఆర్ రోడ్డు వలన రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని పత్రిక ముఖ్యంగా తెలియజేస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐదవ వార్డ్ మెంబర్ ఉప్పునూతల దత్తాత్రేయకోడు ఆరవ వార్డ్ మెంబర్ ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్ నక్కలపల్లి నారాయణ యాదవ్ బజారి దుర్గారెడ్డి కుమ్మరి చంద్రం కుమ్మరి ఎల్లం ఉప్పునూతల శంకర్ గౌడ్ గద్దె చాలా ఆంజనేయులు ఎరుకలి పోచమ్మ రింగ్ రోడ్డు బాధితులు పెద్ద ఎత్తున పాల్గొనమని వారు తెలిపారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 4**
జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు నమోదుపుస్తకం, ఔషధాల గది, ప్రసవ గది వివిధ రికార్డులను సవివరంగా పరిశీలించారు. అలాగే భారత ప్రజారోగ్య ప్రమాణాల అంచనా పద్ధతి ఆధారంగా కేంద్రంలో అందిస్తున్న సేవలను సమీక్షించి, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు.
తనిఖీ సందర్భంగా సిబ్బందికి పలు కీలక సూచనలు, దిశానిర్దేశాలు చేశారు. ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు మరింత సమర్థవంతంగా ఉండేలా కృషి చేయాలని సూచించారు.
ముఖ్య సూచనలు ఇలా ఉన్నాయి:








▪ **అసంక్రమణ వ్యాధుల చికిత్స కేంద్రాల నిర్వహణ:**

రక్తపోటు, మధుమేహం, స్తన క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ ముఖ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం చికిత్స కేంద్రాలను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి రోగికి సమయానికి పరీక్షలు చేసి, తగిన చికిత్స అందించాలని పేర్కొన్నారు.

▪ **కుష్ఠు మరియు క్షయ వ్యాధుల నియంత్రణ చర్యలు:**

ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో కుష్ఠు వ్యాధి సర్వేను తప్పనిసరిగా నిర్వహించి, వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలని సూచించారు. అలాగే క్షయ వ్యాధి నిర్ధారణ కోసం చురుకైన కేసుల గుర్తింపు శిబిరాలు నిర్వహించి, ఉమ్మి నమూనాలను సేకరించాల్సిందిగా ఆదేశించారు.

▪ **గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకా పై అవగాహన:**

అర్హత కలిగిన బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకా తప్పనిసరిగా అందేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ టీకా ద్వారా భవిష్యత్తులో వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చని వివరించారు.

▪ **వేసవి కాల ఆరోగ్య జాగ్రత్తలు:**

ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని, వడదెబ్బ నుంచి ప్రజలను రక్షించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తగినంత నీరు తాగడం, నేరుగా ఎండలో తిరగకపోవడం వంటి జాగ్రత్తలను ప్రజలకు తెలియజేయాలని చెప్పారు.

▪ **సిబ్బంది పనితీరు సమయపాలన:**

ఆరోగ్య సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించాలి. ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

▪ **ఆరోగ్య గుర్తింపు కార్డుల పురోగతి:**

ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య గుర్తింపు కార్డుల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, ప్రతి పౌరుడికి డిజిటల్ ఆరోగ్య గుర్తింపు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి సదానందం, ఆరోగ్య అవగాహన అధికారి అడిదెల మోహన్ రెడ్డి, నాణ్యత పర్యవేక్షణ అధికారి అఖిల్, పర్యవేక్షకుడు సదానందం, ఔషధ నిర్వాహకుడు రాజ శ్రీధర్ రావు, నర్సింగ్ అధికారి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో పండిత్

▪ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహా బియాన్ 2026 కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చయ్య యాదవ్



**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట ఏప్రిల్ 4**
మెదక్ జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గం కొల్చారం మండల స్థాయిల్లో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్-2026 కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గోడ రాజేందర్ ,జనగామ ప్రబారి నంద రెడ్డి కొల్చారం మండలం బిజెపి అధ్యక్షులు హరీష్ పొతంశెట్టిపల్లి సర్పంచ్ దయాకర్ గౌడ్ కిష్టాపూర్ సర్పంచ్ యేసయ్య సీనియర్ నాయకులు శేఖర్ బిజెపి మండల కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్ గోడ రాజేందర్ నందా రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ విస్తృతంగా నిర్వహిస్తోంది. నూతన కమిటీలకు, కార్యకర్తలకు సిద్ధాంతపరమైన శిక్షణ, సంస్థాగత బలోపేతం చేయాలని. అంత్యోదయ స్ఫూర్తిపై ఈ కార్యక్రమాల్లో మార్గనిర్దేశంని వారు చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల స్థాయి బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు